# ఖాళీ అవుతున్న కాంగ్రెస్

- కాంగ్రెస్ కొనసాగుతున్న రాజీనామాల పర్వం
- బీఆర్ఎస్‌లోకి చిన్నశంకరంపేట వైస్ ఎంపీపీ సత్యనారాయణ గౌడ్
- కాంగ్రెస్‌లో కార్యకర్తలకు విలువ లేదని ఆవేదన
- ఇప్పటికే కారెక్కిన మండలంలోని నలుగురు ఎంపీటీసీలు
- బీఆర్ఎస్‌లోకి జక్కన్నపేట గ్రామ యువత
- మైనంపల్లి రాకతో ఆందోళనలో కాంగ్రెస్ శ్రేణులు



ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన జక్కన్నపేట గ్రామ యువత

మెదక్, అక్టోబర్ 19 (నమస్తే తెలంగాణ): మెదక్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ఖాళీ అవుతున్నది. మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు రాకతో కాంగ్రెస్‌లోని కేడర్ అంతా బీఆర్ఎస్ గూటికి చేరుతున్నది. కాంగ్రెస్ పార్టీలో కష్ట పడ్డ కార్యకర్తలకు విలువ లేదని, ఆ పార్టీకి గుడ్ బై చెప్పి కారెక్కుతున్నారు. ఇప్పటికే చిన్నశంకరంపేట మండలానికి చెందిన నలుగురు ఎంపీటీసీలు, మండల అధ్యక్షుడు పోతరాజు రమణ బీఆర్ఎస్‌లో చేరారు. గురువారం మండలం వైస్ ఎంపీపీ సత్యనారాయణ గౌడ్ కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి సమక్షంలో గులాబీ గూటికి చేరారు. ఈ సందర్భంగా వారికి కండువా కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. బీఆర్ఎస్‌లో చేరుతున్న వారికి తప్పకుండా న్యాయం జరుగుతుందని, సీఎం కేసీఆర్ ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై ఇతర పార్టీల నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరుతున్నారన్నారు. 60 ఏండ్ల కాంగ్రెస్ పాలనలో నియోజకవర్గానికి చేసిందేమీ లేదన్నారు. పదేండ్ల క్రితం మైనంపల్లి హన్మంతరావు ఎమ్మెల్యేగా కొనసాగినా మెదక్ నియోజకవర్గంలో చేసింది శూన్యమన్నారు. బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన తర్వాత మెదక్ నియోజకవర్గానికి కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. కార్యకర్తలకు విలువ లేకుండా పోయిందని మనస్తాపంతో రాజీనామాలు చేస్తున్నారన్నారు. వారితోపాటు మండల సోషల్ మీడియా కన్వీనర్ నవీన్, మండల కార్యకర్తలు పార్టీలో చేరారు. కార్యక్రమంలో హవేళీఘనపూర్ ఎంపీపీ శేరి నారాయణరెడ్డి, చిన్నశంకరంపేట పార్టీ మండల అధ్యక్షుడు రాజు, మెదక్ మండల అధ్యక్షుడు అంజాగౌడ్, రైతు బంధు సమితి మండల అధ్యక్షుడు కొత్తపల్లి కిష్టయ్య పాల్గొన్నారు.

**బీఆర్ఎస్‌లో చేరిన జక్కన్నపేట గ్రామ యువత**

హవేళీఘనపూర్ మండలంలోని జక్కన్నపేట ఉప సర్పంచ్ శ్రీనివాస్‌గౌడ్ ఆధ్వర్యంలో గ్రామంలోని యువత పెద్దఎత్తున బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పద్మక్క నాయకత్వంలోనే మెదక్ నియోజకవర్గం అభివృద్ధి చెందుతుందని విశ్వాసం వ్యక్తంచేశారు.




దుర్గామాతను దర్శించుకున్న శేరిసుభాష్ రెడ్డి దంపతులు

## దుర్గామాతకు శేరి సుభాష్‌రెడ్డి దంపతుల పూజలు


పాపన్నపేట; అక్టోబర్19: ఏడుపాయల వనదుర్గా భవానీ మాతను గురువారం సీఎం కేసీఆర్ రాజకీయ కార్యదర్శి శేరిసుభాశ్‌రెడ్డి దంపతులు దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. వీరు ముందుగా మూలవిరాట్ దుర్గామాతను దర్శించుకుని పూజలు నిర్వహించారు. అనంతరం గోకుల్ షెడ్డులో నిర్వహిస్తున్న శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నిర్వహిస్తున్న పూజలో పాల్గొని మొక్కుకున్నారు. వీరికి ఆలయ సిబ్బంది ఆలయ మర్యాదల ప్రకారం స్వాగతం పలికి తీర్థప్రసాదాలు అందజేశారు.

## పొద్దుతిరుగుడుతో అధిక దిగుబడి

- 90 రోజుల్లోనే చేతికొస్తున్న సన్‌ఫ్లవర్ పంట
- ఎకరాకు రూ.15వేలు ఖర్చు, లక్ష రూపాయల దిగుబడి
- క్వింటాలుకు రూ.11 వేలపైనే మద్దతు ధర



పంటచేనులో మంచెపై నుంచి డబ్బాతో చప్పుడు చేస్తున్న రైతు ముత్యాలు



శివ్వాయపల్లెలో పొద్దు తిరుగుడు పంట

రామాయంపేట, అక్టోబర్ 3: పొద్దుతిరుగు డు పంట రైతులకు లాభసాటిగా ఉంది. 90 రోజులోన్లే పంట చేతికొస్తున్నది. తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు పొందవచ్చు. వానకాలంలో రైతులు ఎక్కు వ శాతం వరి పంటవేశారు. ప్రస్తుతం ప్ర భుత్వం ప్రత్యామ్నాయ పంటల వైపు మొ గ్గ చూపాలనడంతో కొంతమంది రైతులు పొద్దుతిరుగుడు, ఇతర పంటలవైపునకు మరలి, అంతర పంటలు విత్తుకుంటున్నారు. రామాయంపేట మండలంలోని పొద్దుతిరుగుడు పంట సుమారు 160 ఎకరాల్లో విత్తుకున్నారు. మండలంలోని శివ్వాయపల్లి గ్రామానికి చెందిన రైతు చింతకాయల ముత్యాలు తనకున్న ఎకరం భూమిలో సీఎం కేసీఆర్ ఇచ్చిన రైతుబంధు డబ్బులతోనే పొద్దుతిరుగుడు పంటను విత్తుకున్నాడు. ఎకరం పంటకు కేవలం రూ.15 వేల ఖర్చు. పంట స్వల్పకాల వ్యవధి 90 రోజులు. పంటకు మార్కెట్‌లో డిమాండ్ పెరిగింది. మార్కెట్‌లో పంట ఎక్కువగా విత్తుకోనందున క్వింటాలుకు రూ.11 వేల పైనే ధర పలుకుతున్నది. 90 రోజుల్లోనే ఎకరం పంట వేసుకున్న రైతుకు రూ.లక్ష పైనే దిగుబడి వస్తుంది.

**సన్‌ఫ్లవర్ స్వల్పకాలంలోనే పంట చేతికి**

**- రాజనారాయణ, ఏవో, రామాయంపేట**

పొద్దుతిరుగుడు పంట స్వల్పకాలంలోనే పంట వస్తుంది. సుమారు 90 రోజుల వరకు రైతులకు ఈ పంట చేతికి వస్తుంది. పంటకు ఖర్చు తక్కువ దిగుబడి బాగుంటుంది. ప్రస్తుతం రామాయంపేట మండల వ్యాప్తంగా సుమారు 160 ఎకరాలలో పొద్దుతిరుగుడు పంటలను రైతులు ఖరీఫ్ వేశారు. ప్రస్తుత క్వింటాలుకు ప్రభుత్వ మద్దతు ధర రూ.6500 బయట మార్కెట్లో రూ 11వేల పైనే ఉంటుందని రైతులు తెలుపుతున్నారు. ఈసారి పొద్దు తిరుగుడు పంటకు డిమాండ్ బాగానే ఉంటుంది.

# పువ్వులను పూజించే గొప్ప సంస్కృతి తెలంగాణది



బతుకమ్మ సంబురాల్లో కలెక్టర్ రాజర్షి షా, ఎస్పీ రోహిణి ప్రియదర్శిని



ప్రతిజ్ఞ చేస్తున్న కలెక్టర్ రాజర్షి షా, ఎస్పీ రోహిణిప్రియదర్శిని, తదితరులు

- మెదక్ జిల్లా ఎన్నిక అధికారి, కలెక్టర్ రాజర్షి షా
- స్వీప్ ఆధ్వర్యంలో ఘనంగా బతుకమ్మ సంబరాలు

మెదక్, అక్టోబర్ 19 (నమస్తే తెలంగాణ): బతుకమ్మ పండుగ గొప్పదనం, పువ్వులను పూజించే గొప్ప సంస్కృతి తెలంగాణ ప్రజలదని మెదక్ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాజర్షి షా తెలిపారు. గురువారం సమీకృత కలెక్టర్ కార్యాలయంలో స్వీప్ ఆధ్వర్యంలో బతుకమ్మ సంబురాలను ఘనంగా నిర్వహించారు. ఎస్పీ రోహిణి ప్రియదర్శిని మహిళలతో కలిసి బతుకమ్మ ఆడారు. అనంతరం ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. బతుకమ్మ అనంతరం ఓటరు ప్రతిజ్ఞ చేశారు. ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా, ఎలాంటి భయానికి లోను కాకుండా ఓటేయాలని ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణలో సంస్కృతీ సంప్రదాయాలకు అద్దం పట్టేలా బతుకమ్మ సంబురాలు జరుగుతాయన్నారు. ఈ బతుకమ్మ సంబరాల్లో మహిళలు బతుకమ్మలను ఒకచోట పేర్చి, చుట్టూ తిరుగుతూ ఆటలు ఆడుతారని తెలిపారు. ఓటరు నమోదు కార్యక్రమంలో బీఎల్‌వోల పాత్ర మరువలేనిదని కొనియాడారు. స్వీప్ ఆధ్వర్యంలో ఆటలపోటీలు నిర్వహించి గెలిచిన మహిళలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు రమేశ్, వెంకటేశ్వర్లు, డీఆర్‌వో పద్మ శ్రీ, ఐసీడీఎస్ పీడీ బ్రహ్మజీ, డీసీపీవో కరుణశీల, పద్మలత, డీఎస్‌వో రాజిరెడ్డి, సీడీపీవో స్వరూప, ఏసీడీపీవో వెంకటరమణ, సూపర్‌వైజర్లు, అంగన్‌వాడీలు పాల్గొన్నారు.

# తప్పుడు ప్రచారం చేస్తే తగిన గుణపాఠం చెపుతాం




సమావేశంలో మాట్లాడుతున్న టెలికాం బోర్డు సభ్యుడు పవార్ శంకర్‌నాయక్

- స్థానికేతరులను ఓడించేందుకు సిద్ధంగా ఉన్నారు
- బీఆర్ఎస్ హయాంలో గిరిజన తండాల అభివృద్ధి
- టెలికాం బోర్డు సభ్యుడు పవార్ శంకర్‌నాయక్

జహీరాబాద్, అక్టోబర్ 19: జహీరాబాద్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన ఎమ్మెల్యే మాణిక్‌రావుపై కాంగ్రెస్ నాయకులు తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని బీఆర్ఎస్ నాయకుడు, టెలికాం బోర్డు సభ్యుడు పవార్ శంకర్‌నాయక్ ఆరోపించారు. గురువారం జహీరాబాద్‌లోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. అభివృద్ధిపై చిత్తశుద్ధి లేని స్థానికేతర నాయకుడిని ఓడించేందుకు నియోజకవర్గ ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే మాణిక్‌రావుపై కొందరు కావాలనే తప్పుడు ఆరోపణలు చేస్తున్నారన్నారు. కాంగ్రెస్ నాయకులు పెయిడ్ నాయకులను పెట్టుకుని బీఆర్ఎస్‌పై తప్పుడు ప్రచారం చేస్తున్నారన్నారు. కోహీర్ మండలంలోని సిద్దాపూర్ తండాలో ఎన్నికల ప్రచారానికి వెళ్లిన బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే మాణిక్‌రావుకు స్వాగతం పలికేందుకు భారీగా గిరిజనులు వచ్చారన్నారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన సర్పంచ్ కావాలనే అభివృద్ధి చేయలేదని, రూ.20 లక్షల నిధులను వినియోగించుకోలేదన్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గిరిజన తండాలో పర్యటనకు వస్తే అడుగడుగునా అడ్డుకుంటామని హెచ్చరించారు. సమావేశంలో బీఆర్ఎస్ మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు హీర్ రాథోడ్, మొగుడంపల్లి మండల ప్రధాన కార్యదర్శి గోపాల్ బానోత్, కోహీర్ మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు వాసు నాయక్, ఝరాసంగం మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు కిషన్ బానోత్, బీఆర్ఎస్ నాయకులు సంజీవ్‌కుమార్, పవార్ సంజు రాథోడ్, తదితరులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

★ రామకృష్ణ గ్రూప్ Hyd, VJA శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు, బేబి కేర్, ఇంటి/ వంటపని చేయుటకు వర్కర్స్ కావలెను. భో|| + వ|| + జీతం: 15-22 వేలు. ఏజెంట్లకు 5000/- కమీషన్. ఫోన్: 9281452833, 9281452844.
NT-320501

గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

MNR B.Ed College
Medical Colleges Campus, Sangareddy
B.Ed admissions 2023 - 2025 Batch Under Management Quota OPEN. Candidates with or without Entrance Examination 2023 may contact Principal
Contact : 94935 48422